Regd· No. H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 21-10-1977

ఫోన్ : 1896
వివాహాది శుభకార్యములకు వలయు
ప్రెజెంటేషన్ ఆర్టికల్స్ సూట్‌కేసులు,
ప్లాస్టిక్ సామానులు
సరసమైన ధరలలో లభించును.
విచ్చేయండి
జరీనా ఫ్యాన్సీస్
18, వెంగళరావు బిల్డింగ్స్

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరి శ్రీరామమూర్తి సంచిక 41

దసరాకు మాత్రమే
టెలివిజన్ ధరలలో
ఊహించని గొప్ప తగ్గింపు రేట్లు

| OLD RATE | NEW RATE |
|---|---|
| Rs. 4,300 | Rs. 3,600 |

(టెలివిజన్ మరియు వానికి కావలసిన పరికరములతో సహా)
ఎ. బి. టెలివిజన్
ఎ-9, అరవిందోనగర్, ఫోన్ 935
జిల్లాకోర్టు ఎదుట - నెల్లూరు.

At 8-30 a. m. On 22-10-77

## HOTEL
# ANURAG

Inaugurates Its New LODGING Complex
OPP : V. R. COLLEGE, NELLORE

*Where dedicated brains turn out ideas for Quality in Service*

Inauguration by
SRI ANAM VENKATA REDDY
Minister for Minor Irrigation A. P.

Chief Guest
SRI ANAM SANJEEVA REDDY, M L C




**TECHNICIANS ASSOCIATED IN TUNING OUT THIS STUPENDOUS WORKMENSHIP**

| | |
|---|---|
| ENGINEER | Sri T. Kodandarami Reddy, B. E. A. M. I. E. Engineer & Designer |
| MASONS | Sri Guruvaiah Maistry. Shabeer Saheb |
| CARPENTERS | Sri P. Munikrishna Achari, Nellore |
| PAINTER | Sri I. Ramanaiah, Nellore |
| ELECTRICAL SUPERVISOR | M/s Rama Electrical works, Nellore |
| PLUMBER | Sri Janakiram, & Krishna |
| CENTERING | Sri Sankar, Nellore |
| WELDING | Sri Bhasker, Nellore. |

With best compliments to:
Hotel **ANURAG**
On inauguration of their
LODGING COMPLEX
— FROM —
M/s. FOMRA ELECTRICALS
Holesale & Retail Dealers in Electrical Goods.
GOVINDAPPANAICAN STREET
MADRAS - 600001

With Best Compliments from :
M/s. Vikram Marketing Enterprises
**U** Foam Dealers
ELURU ROAD - VIJAYAWADA (A P)
PHONE : 72154

# ది బెస్ట్ స్కీమ్
# యిన్ నెల్లూరు

స్కీము లాస్‌లేని స్కీము

ప్రతినెలా ప్రైజులు, మరియు 1 రూపాయ వడ్డీతో అప్పులిచ్చు స్కీము.

అక్రమాలకు తావులేకుండా సభ్యులే నిర్వహించే స్కీము.

కోరిన కంపెనీవస్తువులు కొనుటకు అవకాశమిచ్చుస్కీము

సభ్యులు చెల్లించే వాయిదాల మొత్తము సభ్యులకే హక్కుగా నిర్వహించే స్కీము.

ఏది?

## జనతా ఎంటర్ ప్రైజస్

వారు నిర్వహించే టెలివిజన్, మరియూ మోటారుసైకిల్ సంయుక్త స్కీము.

నెలకు రూ 100 లు లేక రూ 50 లు

(క్రొత్త సభ్యులు చేరుటకు అవకాశముకలదు)

— పూర్తి వివరాలకు —

## జనతా ఎంటర్ ప్రైజస్

Phone : 1888

12, జె. వి. ఆర్. బిల్డింగ్స్

ట్రంకురోడ్ నెల్లూరు



రుచికి, శుచికి— ఫోన్ : 1309

# నిర్మల రెస్టారెంట్

( ఎయిర్ కండిషన్డ్ )

మాంసాహారశాఖ

తే 17-10-77 ది నుండి

అపము, పాయా

ఉదయం, సాయంత్రం నూతనముగా సప్లయిచేయబడును

తే 17-10-77 ది నుండి

స్పెషల్ తండూరిచికెన్

సాయంత్రం 4 గం. నుండి 9 గం. వరకు లభించును.

మా

శ్రేయోభిలాషులు గమనించ ప్రార్థన.

NIRMALA RESTAURENT

NON-VEG.

( AIRCONDITIONED )

R. R. STREET - NELLORE-1




క్షయాస్పత్రి రజతోత్సవ సభకు విచ్చేస్తున్న తమిళనాడు గవర్నరు ప్రభుదాస్ పట్వారి. చిత్రంలో డాక్టరు గోపాలరెడ్డి, డి.ఎం.ఎస్. మాథుర్, అల్లాడి అన్నపూర్ణమ్మ, కలెక్టరు అర్జునరావు, డాక్టరు ఎం. వి. కృష్ణారెడ్డి, డాక్టరు వి. గోవిందస్వామి వున్నారు.

# నెల్లూరు క్షయాస్పత్రి మానవతాదృక్పథంతో సేవ చేస్తున్న మంచి వైద్యసంస్థ

మన నెల్లూరు టి. బి. హాస్పిటల్ మొన్న 11తేది రజతోత్సవం జరుపుకొన్నది- హుందాగా, నిరాడంబరంగా. టి. బి. హాస్పిటల్‌కు అప్పుడే పాతిక సంవత్సరాలు పూర్తయ్యాయంటే ఆశ్చర్యం కలుగుతుంది. నిన్నమొన్న జరిగినట్లుంది- నెల్లూరులో క్షయాస్పత్రి నేర్పర్చాలనే ఉద్దేశం మనకు కల్గడం, ఆ ప్రయత్నానికి శ్రీకారంచుట్టి, విరాళాలు వగైరా సేకరించి, అనతికాలంలోనే శంకుస్థాపన జరిపించి, మరి రెండేళ్ళలో ప్రారంభోత్సవం చేసుకోవడం- ఇదంతా. నేటి పాతికేళ్ళ పండుగ విశేషాలను చెప్పుకునేముందు, ఆ తొలిప్రయత్నాల ముచ్చట్లు నెమరు వేసుకొందాం.

నెల్లూరు జిల్లా సంక్షేమనిధి అనేది 1947 ఫిబ్రవరి 14 తేదీన-రావుసాహెబ్ పాతూరి గోవిందరెడ్డిగారి అధ్యక్షతన- ఏర్పాటయింది. తిక్కవరపు రామరెడ్డి, ఒవ్వేటి విశ్వనాథరావు గారలు ఉపాధ్యక్షులు, చుండూరు సుబ్బయ్యశెట్టి కార్యదర్శి; అప్పటి ఇంపీరియల్ బ్యాంకు ఏజెంటు కోశాధికారి. ఆ సంఘం 1948 నవంబరు 11 తేదీన సమావేశమై నెల్లూరులో క్షయవ్యాధి జాస్తిగా ఉంది గనుక, 30 పడకలతో ఒక టి. బి. హాస్పిటల్ స్థాపించాలని తీర్మానించింది. అప్పటి జిల్లాకలెక్టరు ఎస్.ఎ. అయ్యంగారు శ్రద్ధ వహించి, ఈ ప్రతిపాదనకు మద్రాసు ప్రభుత్వ ఆమోదముద్ర వేయించారు. అనాటి మద్రాసు సర్జన్ జనరల్ కల్నల్ భాటియా నెల్లూరువచ్చి స్థలనిర్ణయం చేశారు. స్థలసేకరణలో ఏర్పడిన కొన్ని చిక్కులను అప్పటి ఉమ్మడి మద్రాసు ప్రభుత్వ ఆర్థికమంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు తీర్చారు; రు 7070-5-6 లకు ఆ స్థలాన్ని 1950 ఆగస్టు 14 తేదిన వెల్ఫేర్‌ఫండ్ కమిటీ కొనుగోలు చేసింది.

అనాటి మద్రాసు గవర్నరు సర్ ఆర్చిబాల్డ్ నై సమక్షంలో 'విప్రనారాయణ' నాటకం ప్రదర్శించి, హాస్పిటల్ నిర్మాణ సహాయార్థం రు 39,692 లు వసూలు చేశారు. తర్వాత నృత్యప్రదర్శనంద్వారా నైతేనేమి, నాటకాలద్వారానైతేనేమి, జాతీయ పతాకాలను అమ్మడంద్వారా నైతేనేమి- ఆ రోజుల్లోనే నెల్లూరు టి. బి. అసోసియేషన్ మొత్తం రు 65058-14-6 లు వసూలు చేయగల్గిందంటే అప్పట్లో ఎంత ఉత్సాహంగా పనిచేసి ఉండాల్నో ఊహించుకో

> **రజతోత్సవ సభలో తమిళనాడు గవర్నరు ప్రశంసలు**

వచ్చు. తర్వాత జిల్లాకలెక్టరు మైకాసంక్షేమనిధినుంచి 15 వేలు యిచ్చారు; యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్సుఫండు నుంచి రు 28,789 వచ్చింది.

ఆ విధంగా లక్షరూపాయలకు పైబడిన నిధులను సమకూర్చుకొని, 1950 అక్టోబరు 2 తేది మద్రాసు ఆరోగ్యమంత్రి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజాచేత ఆస్పత్రికి పునాదిరాయి వేయించారు. అనాటి సభను గోపాలరెడ్డిగారు అధ్యక్షించారు; పబ్లిక్ వర్క్సు మంత్రి భక్తవత్సలం ఉపన్యసించారు.

తర్వాత తిక్కవరపు రామరెడ్డి, చుండూరు సుబ్బయ్యశెట్టిగారలు జిల్లాలో తిరిగి, 32వేల రూపాయలు పోగుచేశారు. శ్రీమతి తిక్కవరపు కృష్ణమ్మగారు 20 వేలు విరాళం యిచ్చారు. ఐనా డబ్బు చాలకుండావచ్చింది; అప్పుడు గోపాలరెడ్డిగారు ఆంధ్ర సైక్లోన్ రిలీఫ్ ఫండునుండి లక్షా 50వేలు యిచ్చేట్టు ఏర్పాటుచేశారు. భవననిర్మాణానికి మొత్తం రు 2, 18, 736 లు ఖర్చయింది. ఎక్స్‌రే ప్లాంటుకు 45వేలు, మిగతా సౌకర్యాలకు హెచ్చుతక్కువ 40వేలు అయింది.

సరిగ్గా రెండేళ్ళకే నిర్మాణం పూర్తయి, 1952 అక్టోబరు 2తేదీన, అప్పటి ఆరోగ్య మంత్రి ఎ. బి. షెట్టిగారు అధ్యక్షించిన సభలో, గోపాలరెడ్డిగారు హాస్పిటల్ ప్రారంభోత్సవం జరిపారు.

అనాటిధనికులు, వదాన్యులందరూ ఈ ఆస్పత్రి 'నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలు' కావడం విశేషం. తిక్కవరపు రామరెడ్డిగారు సరే, వెల్ఫేర్ ఫండు కమిటీ అధ్య

—కొరవ 9 వ పేజీలో




రజతోత్సవ సభలో హాస్పిటల్ పాతికేళ్ళ ప్రగతిని సమీక్షిస్తున్న సూపరింటెండెంటు వి. గోవిందస్వామి. ఆసీనులైవున్నవారు గవర్నరు పట్వారి.

మీ ఇంటికి వినూత్నశోభ!

**టెలిరాడ్**

**టెలివిజన్లు**



**బాబు ఎలక్ట్రానిక్స్**

కాపువీధి - నెల్లూరు

ఫోన్: 1212



**రాయవరపు శంకరయ్య అండ్ సన్సు**

క్లాత్ మర్చంట్సు

ట్రంకురోడ్డు, నెల్లూరు

ఫోన్. 138.

14-10-1977 తేదిని జరిగిన బెనిఫిట్ స్కీము డ్రాలో గెలుపొందినవారు

స్కీము నెం. 14, డ్రా నెం. 11 గెలుపొందినవారి నెం. 52 శ్రీమతి దుర్గాంబగారు మురళీ ఆటో ఏజన్సీస్, దర్గామిట్ట, నెల్లూరు.

స్కీము నెం. 15 డ్రా నెం. 10 గెలుపొందినవారి నెం. 71 మొదలి లలితమ్మగారు W/o శీనారెడ్డి. 19-29 బాలాజీ నగర్, నెల్లూరు

స్కీము నెం. 16 డ్రా నెం. 5 గెలుపొందినవారి నెం. 37 ఆర్. వి. రామాంజనేయులుగారు, జూనియర్ లెక్చరర్, కె. ఎ. సి. గవర్నమెంటు జూనియర్ కాలేజి, స్టోన్ హౌస్‌పేట, నెల్లూరు.

స్కీము నెం. 17 డ్రా నెం. 2 గెలుపొందినవారి నెం. 1 వి. లలితాంబగారు, ఎల్. ఐ. సి. ఆఫ్ ఇండియా బ్రాంచి ఆఫీసు, నెల్లూరు.

స్కీము నెం. 17 20-9-77 తేదిన జరిగిన ప్రథమ డ్రాలో గెలుపొందినవారి నెం. 164 పెంచెం పద్మావతమ్మగారు C/O పి. వి. రమణయ్య, పాటూరు. కోవూరు తాలూకా.

18 వ గ్రూపు ప్రారంభించినాము వెంటనే సభ్యులుగాచేరండి.



**ఇల్లు అమ్మబడును**

నెల్లూరు, అచారివీధిలో 17/741 నంబరుగల ఇల్లు (లెక్చరర్ ఆఫీసు ఎదురుగా) సుమారు 30 అంకణములచోటులో 20 అంకణముల కట్టబడిగల మిద్దె విక్రయించబడును.

— వివరములకు —

పి. వి. కృష్ణమూర్తి,

(అడ్వకేట్)



**జొన్న పండించు రైతులకు**

మావద్ద జొన్న C. S. H-1, C. S. H-5 "నంది బ్రాండు" సర్టిఫైడు విత్తనములు హోల్‌సేలుగాను రిటైల్‌గాను దొరకును.

**M/s. రామకృష్ణ ఫర్టిలైజర్స్**

ఫోన్ : 1007 పి. పి.

(క్రైం పోలీస్‌స్టేషన్ ప్రక్కన)

17/68, ట్రంకురోడ్డు - నెల్లూరు-1



**నెల్లూరులో త్వరలో ప్రారంభం**

ప్రోనోట్లు, ఇతర ముఖ్యమైన డాక్యుమెంట్లు, పాత కాగితాలను పదికాలాలపాటు పదిలపరచుకొనే సదవకాశం

**జెరాక్స్**

ఫోటో ప్రింటింగ్ సర్వీస్

ఈ యంత్రంతో కాపీచేయబడిన పత్రాలకు అటెస్టేషన్ అవసరం లేదు. ఈ అవకాశాన్ని వినియోగించుకోండి.

శ్రీ రాఘవ ఇన్‌స్టెంట్ కాపీయింగ్ సెంటర్

ఫోన్: 649

16/29 జొన్నలగడ్డవారివీధి

(రాధా థియేటరువద్ద)

నెల్లూరు.



**ఆల్ విటాల్**

జీర్ణశక్తి రక్తవృద్ధి బలమునిచ్చు టానిక్ అందరూ వాడదగినది

200 M. L. 7-50

**కాసా**

దగ్గు, ఆయాసము, ఇసినోఫిలియాను వెంటనే గుణపరుచును. 200 ML. రూ. 7-00

V. S. ఫార్మ, రాజవీధి, నెల్లూరు


## ప్రకటన

నెల్లూరుజిల్లా రాపూరుతాలూకా తూర్పు పూండ్ల గ్రామ కాపురస్థురాలు శ్రీమతి రాయపనేని ఈశ్వరమ్మ తనతరపున తన మైనరు కుమారుడైన రమేష్ తరపున యావన్మందికి యిందుమూలముగ తెలియ చేయడమేమనగా, తనభర్త శ్రీ రాయపనేని రమణయ్య వుర్ఫ్ చిన బుల్లయ్య తనను తన కుమారుని పరిత్యజించి మరియు వారికి కుటుంబ ఆస్తియందు గల హక్కులను భంగపరచుటకు, సదరు కుటుంబ ఆస్తిని పరాధీనము చేయుటకు యత్నించుచున్నాడని తెలిసినది. శ్రీమతి ఈశ్వరమ్మ తనకు భరణమునకు, తన కుమారుని భరణమునకు మరియు కుటుంబ ఆస్తిలో తనకుగల సగభాగం హక్కునకు వకీలుద్వారా నోటీసు యిచ్చియున్నది. అందువలన కుటుంబఆస్తిని శ్రీ రాయపనేని రమణయ్య విక్రయము చేయుటకుగాని మరేవిధమైనట్టి అన్యాక్రాంతములు చేయుటకుగాని హక్కులేదని అట్లుచేసినను సదరు అన్యాక్రాంతములు చెల్లనేరవు అని యిందుమూలముగా యావన్మందికి తెలియచేయడమైనది. ఇట్లు,

రాయపునేని ఈశ్వరమ్మ,

తూర్పు పూండ్లగ్రామం, రాపూరుతాలూకా.


**అమ్మకము**

నెల్లూరు ట్రంకురోడ్డు కొత్తున్న శ్రీ వరలక్ష్మి క్లాత్ షోరూంలోని అధునాతన ఫర్నిచరు అమ్మబడును. సదరు అంగడి అద్దెకివ్వబడును. కావలసినవారు ఈ క్రింది అడ్రసున సంప్రదించండి.

'నవరత్న కట్‌పీసెస్'

(అలంకార్‌లాడ్జి బిల్డింగ్)

కావువీధి - నెల్లూరు

ఫోన్ : 985





# ఒక శుభోదంతము!

నిన్నటి ఊహాపరికల్పన నేటి రూప పరికల్పన మైనది.

అనురాగ భావము ఆనంద నికేతనమైనది!

# 22-10-77

ఉదయం 8.30 గంటల శుభోదయవేళ

# హోటల్ అనురాగ్

తన నూతన రమ్యవసతి గృహాన్ని ప్రారంభిస్తున్న

**(వి. ఆర్. కాలేజి ఎదురు - నెల్లూరు-3)**

ఫోన్సు: 1699. 1225.

ఈ ఆనందమయ తరుణంలో కళోపాసకులు సేవాపరతంత్రులైన కొందరి ఆదర్శాలు ఆదరసేవారూపంలో ఉత్కృష్ట స్థాయిని అందుకొంటున్నవి.

ఈ భవ్యభవనాన్ని చిన్న నీటిపనరులమంత్రి, ఆదరణీయులు

**శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు**

తమ వాసి వన్నెగలిగిన హస్తాలతో ప్రారంభోత్సవం గావిస్తారు.

ముఖ్య అతిథి

**శ్రీ ఆనం సంజీవరెడ్డి** ఎం. ఎల్. సి.

**ఈ అపూర్వకళాఖండాన్ని భూలోక స్వర్గంగా చేసిన కార్య నిపుణుల బృందం:**

వాస్తుశిల్పి: తిక్కవరపు కోదండరామరెడ్డి BE. A M I E. ఇంజనీరు - డిజైనరు

తాపీపని: గురవయ్య మేస్త్రి షబీర్‌సాహెబ్

వడ్రంగం: పి. మునికృష్ణ ఆచార్య, నెల్లూరు

రంగుపని: బి. రమణయ్య. నెల్లూరు

విద్యుద్దీకరణ పర్యవేక్షణ: రామా ఎలక్ట్రికల్ వర్క్సు. నెల్లూరు

నీటివసతిపని: జానకిరాం. కృష్ణయ్య

సెంట్రింగ్: శ్రీ శంకర్. నెల్లూరు

వెల్డింగ్: భాస్కర్, నెల్లూరు

-: హోటల్ అనురాగ్‌కు మా హార్దికాభినందనలు :-

1. శ్రీ ఉమా టింబర్ డిపోట్స్. నెల్లూరు
2. సునీత ఇండస్ట్రీస్ ,,
3. మహల్ విజన్స్ ,,
4. ఏ. సి. విహార్ ,,
5. శేష్‌మహల్ ,,
6. రంగమహల్ ,,
7. వినాయక సినిమా ,,


Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P.)